
మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 17 | కర్నూలు | ఆదివారం 09 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







## 27 ఏళ్ల తర్వాత కమల వికాసం ఆప్ కు ఊహించని తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, (శ్రీచక్ర) గల్లీల్లో కాదు.. ఢిల్లీలో కింగ్ ఎవరో తేలిపోయింది. దేశ రాజధాని ఎవరి అడ్డానో డిసైడ్ అయింది. హస్తిన కాషాయదళం వశమైంది. 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1993లో గెలిచిందే ఆఖరు. ఆ తర్వాత అధికారం అందని ద్రాక్షే అయింది. మళ్లీ ఇన్నాళ్లకు హస్తినలో పగ్గాలు కాషాయదళం చేతికి వచ్చాయి. 2013లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా వచ్చినా వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం విక్టరీ కొట్టింది. అధికారాన్ని మరోసారి నిలుపుకొనేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఇచ్చిన హామీల డోస్ పని చేయకుండా పోయింది. ఢిల్లీలో 27 ఏళ్లుగా పవర్ లెస్‌గా ఉన్న కమలం పార్టీ ప్రచారం చివరి రోజు ఏకంగా 22 రోడ్ షోలు నిర్వహించింది. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టినా ఢిల్లీ అసెంబ్లీలో ఎందుకు పట్టు సాధించలేకపోతున్నామన్న ఆలోచన బీజేపీలో కనిపించింది. అందుకే ఈసారి ఢిల్లీ పీఠం ఎక్కాల్సిందేనన్న కసి కాషాయదళంలో పెరిగింది. కేజ్రీవాల్ టార్గెట్‌గా ప్రధాని మోడీ దగ్గర్నుంచి కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంల దాకా ప్రచారాన్ని హోరెత్తించారు. షీష్ మహల్ అంటే కేజ్రీవాల్ కట్టుకున్న అద్దాల మేడ సంగతి తేలుస్తామన్నారు. అన్నట్లుగానే కాషాయదళం కథ మార్చేసింది. ఢిల్లీలో పట్టు నిలుపుకొంది. కచ్చితంగా గెలవాల్సిన టైమ్‌లో సత్తా చాటింది. ఢిల్లీ ఎన్నికల్లో చక్రం తిప్పాలన్న ఆప్ పార్టీకి షాక్ తగిలింది. బీజేపీ చేతిలో దారుణంగా ఓడిపోయింది. అన్నా హజారే అడుగు సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌కు పరాభవం తప్పలేదు. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ చేతిలో ఓడిపోయారు. ఆయనే కాదు ఆప్ కీలక నేతలు సిసోడియా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. ఏకచక్రాదిపత్యం ప్రదర్శించిన ఆప్ ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి. 2020 ఎన్నికల్లో బీజేపీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసిన కేజ్రీవాల్ పార్టీ ఇప్పుడు మాత్రం చేతులెత్తేసింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పతనానికి కూడా చాలా రీజన్స్ పని చేశాయి. 1. ప్రభుత్వ వ్యతిరేకత2015 అలాగే 2020 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఘన విజయాలు సాధించింది. తొలి రెండు టర్మ్ లలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో అద్భుతమైన పనితీరు చూపింది. కరెంట్ అలాగే వాటర్ బిల్ సబ్సిడీలు మొదట్లో ఓటర్లను బాగానే సంతోషపెట్టాయి. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం పట్టు సాధించడంలో ఇబ్బంది పడింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ తగ్గడం, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ఢిల్లీ ఓటర్లను పునరాలోచించుకునేలా చేశాయి. కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం తమకు అడ్డంకులు సృష్టిస్తోందని ంఆఖ చెబుతూ వచ్చింది. గత పదేళ్లలో ఇలాంటి ఆరోపణలను ఓటర్లు పట్టించుకోలేదు. బీజేపీ డబుల్ ఇంజిన్ హామీ ఆకర్షించడంతో ఈసారి హస్తిన ఓటర్లు కమలానికి పట్టం కట్టారు.

**2. షీష్ మహల్ :** ఎన్నికలకు ముందు నుంచే అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి వ్యూహాత్మకంగా ముప్పేట దాడి షురూ చేసింది. శీష్ మహల్ పై ఫోకస్ పెట్టింది. కేజ్రీవాల్ అధికారంలో ఉన్నప్పుడు రెనోవేషన్ చేసిన సీఎం నివాసాన్ని టార్గెట్ చేస్తూ జనంలోకి తీసుకెళ్లింది. రెనోవేషన్ పై కాగ్ నివేదిక కూడా ఇవ్వడం బీజేపీకి కలిసి వచ్చింది. సీఎం నివాసం పునరుద్ధరణ పని మొదలు పెట్టినప్పుడు ప్రాథమిక అంచనా 7.91 కోట్లుగా తేలగా, 2020లోపని అప్పగించినప్పుడు అది 8.62 కోట్లకు పెరిగింది. అయితే 2022లో ఆ అద్దాల మేడ పని పూర్తి చేసే సమయానికి,ఖర్చు33.66కోట్లకుపెరిగింది.దీనికి కౌంటర్ గా ఆప్ చేసిన వాదన జనం ముందు నిలబడలేకపోయింది. కామన్ మ్యాన్ పాలిటిక్స్ అంటూ రాజకీయాల్లోకి వచ్చి ఇలాంటి భవనం సీఎంకు ఎందుకన్న చర్చ జనంలో సాగేలా చేయడంలో బీజేపీ సక్సెస్ అయింది. అందుకే ఆమ్ ఆద్మీ ఓటమికి ఇది కూడా ముఖ్య కారణమైంది.


**3. లిక్కర్ పాలసీ :** ఢిల్లీలో రద్దైన లిక్కర్ పాలసీ చుట్టూ ఒక దశలో తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. సీఎంగా ఉన్న కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం హోదాలో మనీష్ సిసోడియా సహా ఇతర ఆప్ నేతలు జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఢిల్లీ కొత్త పాలసీలో భాగంగా లిక్కర్ బాటిళ్లపై ఒక బాటిల్ కొంటే మరొకటి ఫ్రీ ఆఫర్ తేవడాన్ని బీజేపీ తప్పుబట్టింది. కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని తాగుబోతుల సిటీగా మారుస్తోందని బిజెపి చేసిన ఆరోపణలు జనంలోకి బాగానే వెళ్లాయి. లిక్కర్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని, ప్రతీకార రాజకీయాల కోసమే అరెస్ట్ చేశారని ఆప్ నేతలు సమర్థించుకు న్నారు. కానీ అవేవీ జనం ముందు నిలబడలేదు. పైగా కేజ్రీవాల్, సిసోడియా అరెస్టుతో ఢిల్లీలో ఆప్ సర్కార్ లో అలజడి పెరిగింది. అతిషీని సీఎం చేశారు. సరిగ్గా ఎన్నికలకు కేజ్రీవాల్ 5 నెలలు తీహార్ జైలులో ఉన్నారు. అటు సిసోడియా అయితే ఏకంగా ఏడాదిన్నర జైలు జీవితం గడిపారు. దీంతో 2020లో ఆప్ ఇచ్చిన హామీలు అటకెక్కాయి. కోర్టులు కేసులు, చిక్కుల్లో పడడంతో రాజకీయంగా ముందడుగు వేయలేకపోయారు.

## ఢిల్లీ అభివృద్ధిని పరుగులు తీయిస్తా: మోదీ




న్యూఢిల్లీ:(శ్రీచక్ర) దశాబ్దం పాటు పాలన సాగించిన "ఆప్" ప్రభుత్వానికి ఉద్వాసన పలికి ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారు. 70 సీట్లలో బీజేపీ 48 సీట్లలో ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో శనవారం సాయంత్రం విజయోత్సవం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. పార్టీ కార్యకర్తలు జెండాలు ఊపుతూ, నినాదాలు హోరెత్తింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు ఈ విజయోత్సవంలో పాల్గొన్నారు.ప్రధానమంత్రి "యమునా మాయి కీ జై" అనే నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తులై బీజేపీ పాలనా శకం ప్రారంభం కానుండటంతో ఢిల్లీ ప్రజలు ఎంతో ఉపశమనంతో, ఉల్లాసంగా ఉన్నారని అన్నారు. "21వ శతాబ్దంలో సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ఢిల్లీ వాసులందరికీ లేఖ రాశాను. ఈరోజు ఢిల్లీ ప్రజలంతా నాపై విశ్వాసం ఉంచినందుకు శిరస్సు వంచి అభివాదం చేస్తున్నాను. ప్రజలంతా ఎంతో ప్రేమతో ఆశీర్వదించారు. ఇందుకు ప్రతిగా ఢిల్లీ శ్రీఘ్ర అభివృద్ధికి పాటుపడతానిని హామీ ఇస్తున్నాను" అని మోదీ అన్నారు.

## అబద్ధాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారు: అంబటి




అమరావతి(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలకు అంతులేకుండా పోయిందని వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. కూటమి సర్కార్ పై మంత్రి రాంబాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. అబద్ధాలు, మోసాలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు చేశారు. జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కారు కూతలు కూస్తున్నారని, 9 నెలల్లో చంద్రబాబు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎవరి కాలర్ పట్టుకోవాలి, ఎవరి మెడ పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు పడుతున్నాయా? ఉద్యోగాలు ఇస్తామని చెప్పి? ఉన్న ఉ ద్యోగాలను పీకేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. పవన్ నిజంగా సిక్ అయ్యాడా??షూటింగ్ లో ఉన్నాడా? అని అంబటి రాంబాబు కూటమి సర్కార్ ను దుయ్యబట్టారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం: పవన్ కల్యాణ్



అమరావతి:(శ్రీచక్ర) ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 33 స్థానాల్లో గెలుపొందగా 14 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఆప్ 18 నియోజ కవర్గాలలో విజయం సాధించగా ఐదు స్థానాలలో ఆధిక్యంలో ఉంది.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో అదే జరిగింది: సీఎం చంద్రబాబు..




అమరావతి:(శ్రీచక్ర) ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొ?న్నారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిప డ్డారు.అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ఒదని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకో లేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తా రు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు.

## ఢిల్లీలో మరోసారి హస్తం పార్టీకి తీవ్ర పరాభవం..

### మూడోసారి తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8,(శ్రీచక్ర) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు.పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి.1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటునూ మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### మహానాడు రోడ్డు పేరును యథాయథంగా కొనసాగించాలని నిర్ణయం

అమరావతి,ఫిబ్రవరి8((శ్రీచక్ర) :మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది.వైసీపీ ప్రభుత్వ హయాం లో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటురోడ్డుచరిత్రనువివరిస్తూమున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
ఆదివారం 09 ఫిబ్రవరి 2025

# సంపాదకీయం

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఓరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఓరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సీక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ.

# అమరావతిలో అమ్మేవారు ఏరి

గుంటూరు, ఫిబ్రవరి 8,(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవమున్న నేత. ఆర్థికంగా స్థిరపడిన లీడర్. ఆయన ప్రస్తుతం కీర్తి కోసం ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేయడం, హైటెక్ సిటీని ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రతిష్టాత్మకమైన సంస్థలను తేవడానికి చంద్రబాబు కారణమని ఎవరైనా ఒప్పుకోక తప్పదు. అదే ఆయనకు ప్రజల్లో ఒకరకమైన ఇమేజ్ తెచ్చిపెట్టింది. చంద్రబాబు పై ప్రజల్లో భరోసా ఏర్పడింది. హైదరాబాద్ నగరం లా మార్చాలన్న తాపత్రయమే ఇప్పుడు కూడా అమరావతి విషయంలో కనపడుతుంది. అయితే హైదరాబాద్ కు, అమరావతికి మధ్య చాలా తేడా ఉందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. . అమరావతి ప్రాంతంలో రైతులు ఎవరూ తమ భూములను విక్రయించేందుకు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఎందుకంటే మూడు పంటలు పండే భూములు కావడంతో వారు అప్పటికే జీవితంలో స్థిరపడ్డారు. ఇక్కడి నుంచి ప్రతి రైతు కుటుంబం నుంచి ఒకరు విదేశాల్లో ఉంటున్నారు. ఆర్థికంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. పైగా భూములపై వారికి మక్కువ ఎక్కువ. తాతల నుంచి తమకు సంక్రమించిన భూమిని కోట్ల రూపాయలు వచ్చినా విక్రయించేందుకు సిద్ధంగా లేకపోవడం వల్లనే క్రయవిక్రయాలు జరగడం లేదు. రాష్ట్రమొత్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల విలువల ధరలను పెంచిన ప్రభుత్వం అమరావతి ప్రాంతంలో వారికి మాత్రం మినహాయింపు ఇచ్చింది. అయితే ఇక్కడ క్రయ విక్రయాలు జరగకపోవడానికి రైతులు తమ భూములను విక్రయించడానికి సిద్ధంగా లేకపోవడమే. తాము అమ్మి వచ్చిన డబ్బును భద్రపర్చుకోవాలన్నా లేక బ్యాంకుల్లో జమ చేయాలన్నా వారు ఇష్టపడటం లేదు. తమ తర్వాత తరాల వారికి వారసత్వంగా ఇవ్వాలన్న ఏకైక కోరిక వారిని అమ్మకుండా నిరోధిస్తుందని చెబుతున్నారు. అమరావతిలో భూములను కొనుగోలు చేసేందుకు అనేక మంది రియల్టర్లు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎక్కువ మంది నిరాశతోనే వెనుదిరిగి వెళుతున్నారని చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం రైతులు భూముల విక్రయానికి అనాసక్తి కనపర్చడమేనని చెబుతున్నారు. రైతులు తమ భూములను అమ్మకుండా అలాగే ఉంచితే ఈ ప్రాంతం ఎలా అభివృద్ధి అవుతుందన్న ప్రశ్న కూడా సహజంగా తలెత్తుంది... కొత్త నగరం ఆవిర్భవించాలంటే పాత వాసనలు పోవాల్సిందే. కొత్త నీరు రావాలంటే పాత నీరు పోయిన మాదిరిగానే అక్కడ రూపు రేఖలు మారాల్సి ఉంటుంది. కానీ చంద్రబాబు ప్రయత్నాలకు రైతుల నుంచి పెద్దగా సహకారం అందడం లేదు. అయితే ఇది అమరావతి ప్రాంత రైతుల తప్పు కాదన్న వాదనల్లో కూడా నిజముంది. వారు అంత సులువుగా భూములను విక్రయించేందుకు, డబ్బులకు ఆశపడి అమ్మేందుకు ముందుకు రారు. అందుకే అమరావతి ప్రాంతంలో ఇటీవల కాలంలో రిజిస్ట్రేషన్లు కూడా లేవని చెబుతున్నారు. ఒకసారి అమ్ముడు పోయిన భూములు మాత్రమే తిరిగి అమ్ముడవుతున్నాయి తప్పించి కొత్తగా అమ్మేవారు ఇక్కడ లేకపోవడంతో ప్రభుత్వం కూడా ఏం చేయాలో అర్థం కావడం లేదంటున్నారు. ఎత ధర పలికినా రైతుల అనాసక్తి కనపరుస్తుండటంతో భూముల క్రయవిక్రయాలు తగ్గాయని అంటున్నారు. మరి చంద్రబాబు ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్



విజయవాడ, ఫిబ్రవరి 8,(శ్రీచక్ర) వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# తండేల్ కు సిక్కోలుతో సంబంధం ఏంటి?

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8,(శ్రీచక్ర) మత్స్యకారుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమా 'తండేల్'. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు చందు మొండేటి. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార గ్రామంలో జరిగిన యదార్థ ఘటనను ఇతివృత్తంగా తీసుకొని ఈ సినిమాను చిత్రీకరించారు. వాస్తవ ఘటనల ఆధారంగా అల్లిన ఫిక్షనల్ లవ్ స్టోరీ ఇది. హీరోయిన్ శ్రీకాకుళంలో ఉంటే.. హీరో పాకిస్తాన్ లో ఉంటాడు. తండేల్ అంటే గుజరాతీ పదం. గుజరాత్ లోని మత్స్యకారులు ఈ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. తండేల్ అంటే లీడర్. కెప్టెన్ ఆఫ్ ద బోట్ అని అర్థం. వేటకు వెళ్లే సమయంలో ప్రతి బోటులోను పదిమందికి పైగా జాలర్లు ఉంటారు. ఒకేసారి బోట్లలో వేటకు బయలుదేరుతారు. జాలర్ల సమూహానికి లీడర్ గా ఉండే వ్యక్తిని తండ్రి అని పిలుస్తుంటారు. శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారులు జీవనాధారం కోసం ఏడాదిలో తొమ్మిది నెలల పాటు వేటకు వెళ్తారు. స్థానికంగా వేట గిట్టుబాటు కాక ఎక్కువమంది గుజరాత్ వెళ్తుంటారు. అక్కడ ప్రాచుర్యంలో ఉన్న తండేల్ పదం.. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులకు కూడా వాడుకగా మారింది.తాజాగా విడుదలైన తండేల్ చిత్రం శ్రీకాకుళం జిల్లాల వెలుగు చూసిన ఒక వాస్తవిక కథ. 2018 నవంబర్ 31న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 22 మంది మత్స్యకారులు అరేబియా సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వీరంతా గుజరాత్ లోని వీరావల్ ప్రాంతంలో చేపల వేటకు సంబంధించి పనికి కుదిరారు. యాట జూలై, ఆగస్టు సమయాల్లో గుజరాత్ వెళుతుంటారు. తిరిగి ఫిబ్రవరి, మార్చి నెలలో స్వస్థలాలకు చేరుకుంటారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు దీనినే అనుసరిస్తుంటారు.అయితే ఇలా వెళ్లిన శ్రీకాకుళం జిల్లా డి.మత్సలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులు 2018 నవంబర్ 31న చేపల వేటకు వెళ్లారు. అరేబియా మహాసముద్రంలో పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించారు. పాకిస్తాన్ పోస్ట్ గార్డులకు పట్టుబడ్డారు. మొత్తం నాలుగు బోట్లలో 22 మంది మత్స్యకారులు వేటకు వెళ్ళగా.. అందులో మూడు బోట్లు పాకిస్తాన్ జలాల్లోకి వెళ్లిపోయాయి. ఆ బోట్ల లో ఉన్న మత్స్యకారులు పాకిస్తాన్ బందీలుగా మారిపోయారు. ఈ విషయాన్ని మిగతా ఒక బోటులో ఉన్న మత్స్యకారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పట్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించింది. అప్పటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాకిస్తాన్ ప్రభుత్వంతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. అనేక చర్చలు జరిపిన తర్వాత చివరకు 2020 జనవరి 6న పాకిస్తాన్ చెర నుంచి మత్స్యకారులు విముక్తి అయ్యారు.అయితే ఈ చిత్రం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ మండలం డి. మత్స్యలేసం గ్రామంతో ప్రారంభం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ గ్రామానికి చెందిన మత్స్యకారుల జీవనాన్ని, విదేశీ జలాల్లో చిక్కుకోవడాన్ని ఇతివృత్తంగా తీసుకొని దర్శకుడు చందు మండేటి ఒక పర్ఫెక్ట్ లవ్ స్టోరీని క్రియేట్ చేయగలిగారు. ఎందుకుగాను చాలాసార్లు ఆ చిత్ర యూనిట్ శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశంలో పర్యటించింది. జిల్లాలోని మత్స్యకార ప్రాంతాల్లో స్థితిగతులను కూడా తెలుసుకుంది. పూర్తిస్థాయిలో శ్రీకాకుళం జిల్లా యాసను గ్రహించింది. అయితే ఈ చిత్రానికి మొత్తం మూల కథ శ్రీకాకుళం జిల్లా కావడం విశేషం. ఈ సినిమా టిక్ టాక్ సొంతం చేసుకోవడంతో జిల్లా మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితాల్లో వ్యధను కళ్ళకు కట్టినట్టు చూపించారని చిత్ర యూనిట్కు అభినందనలు తెలుపుతున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ కనుపూరు జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించాలి

## గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ని కోరిన పోసిన.వెంకయ్య గౌడ్



కోట ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) : చిల్లకూరు మండలం శ్రీశ్రీశ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతరను రాష్ట్ర పండుగ గుర్తించాలని గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ని బిజెపి తిరుపతి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పోసిన వెంకయ్య గౌడ్ కోరారు.ఈ సందర్భంగా శనివారం గూడూరులో స్థానిక ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రతి ఏడాది జరుపుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ కనుపూరు జాతరను రాష్ట్ర పండుగ గుర్తించాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశానని బిజెపి తిరుపతి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పోసిన.వెంకయ్య తెలిపారు. అంతేకాకుండా పిల్లలు ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడుకోవడానికి(వినోదం పొందడానికి)మరెన్నో ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.

# చీటింగ్ కేసులోని ముద్దాయిలు అరెస్ట్ చేసిన సీఐ వేమారెడ్డి : ఎస్సై రాజేష్



సంగం. ఫిబ్రవరి 8. (శ్రీ చక్ర.)మండల కేంద్రమైన సంఘం పట్టణ పరిధిలోని ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారాన్ని కొదవ పెట్టి లక్ష 20 వేల రూపాయలు నగదు తీసుకెళ్లారని సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి ఎస్సై రాజేష్ వెల్లడించారు.శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన ముద్దాయిలను రిమాండ్ తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సంగం లోని ఆగ్మాన్ట్ ఫైనాన్స్ కంపెనీ లో నీ ఆరో తేదీన ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారం కుదువ పెట్టి లక్షా 20 వేల రూపాయల నగదు తీసుకెళ్లారని ఆ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.నెల్లూరు కి చెందిన వెంకటేశ్వర్లు,అజయ్ కుమార్ అనే ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుందని పోలీసు వారు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్న సమయంలో ముద్దాయిల వద్ద 30 వేల రూపాయలు నగదు స్వాధీన పరచుకోవటం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ముద్దాయిలు పలు ప్రాంతాలలో ఇలాంటి వ్యాపారాలు చేసి ఉన్నారని సమాచారం తెలిసినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక వ్యాపారస్తులంతా ఎలాంటి వారి వద్దనుండి తీసుకునేటువంటి వస్తువులు జాగ్రత్తగా పరిశీలించి వ్యాపారాలు సాగించాలని పోలీసులు హెచ్చరించారు ముద్దాయిల నుండి 30 వేల రూపాయల నగదు రికవరీ చేశాం: సీఐ వేమారెడ్డి తెలిపారు.ఇద్దరు ముద్దాయిలు పలుప్రజలు,కుదువ వ్యాపారస్తులు ఇటువంటి వ్యక్తుల పట్ల కొదవ వ్యాపారస్తులు జాగ్రత్త వహించాలని పోలీసులు తెలిపారు.

# బీజేపీ సంబరాలు

విశాఖపట్నం ,ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దాదాపు ఖరారు అయ్యింది. దీంతో దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ కమలం పార్టీ నేతలు ఎగిరి గంతేస్తున్నారు.దీంట్లో బాగంగా విశాఖ బీజేపీ కార్యాలయంలో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయం పార్టీ జెండా ఎగరవేయనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా దేశంలో బీజేపీ ప్రభుత్వం పాలన అందిస్తోందని నగర అద్యక్షులు పరసురాం రాజు అన్నారు.

# హరి హర క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కర్నూలు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర): స్థానిక సంకల్భాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి. గత నెల 30 తేదీన ధ్వజారో హనతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు పది రోజులపాటు వైభవంగా నిర్వహించారు. శనివారం పవిత్ర తుంగభద్ర నదిలో మీద పండితులు స్వామి వారికి శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న సందర్భంలో మూడు గరుడ పక్షులు వచ్చి చక్రస్నానం నిర్వహిస్తున్నపై భాగంలో ప్రదక్షిణలు చేసి వెళ్లడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది. పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో తిరుమలలో నిర్వహించే విధంగానే ఇక్కడ కూడా నిర్వహించడం వల్ల స్వామివారి అనుగ్రహం వల్లనే గరుడ పక్షులు ప్రదక్షిణలు చేశాయని భక్తులు చెప్పుకుంటున్నారు. అలాగే చక్ర స్నానానికి ముందు తేలికగా ఉన్నటువంటి స్వామివారి విగ్రహం, చక్రస్నానం అనంతరం బరువెక్కి పోవడం కూడా వెంకటేశ్వర స్వామి మహిమకు నిదర్శనమని పండితులు తెలిపారు.



# వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడే సాదించుకోవాలి

–ఇప్పుడు కాకపోతే ఎస్టీ బిల్లు మరెప్పుడూ సాదించలేము
–రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ: రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న.

మంత్రాలయం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) : వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడే మనం సాదించుకోవాలని, ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడూ సాదించుకోలేమని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో వాల్మీకి, బోయల సమావేశం రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న ఆధ్వర్యంలో, ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న, రాష్ట్ర నాయకులు లంకా రెడ్డి, నది చాగి మారెన్న, సర్పంచ్ తిమ్మప్ప, సర్పంచ్ శివరాములు, మాజీ సర్పంచులు జె హనుమంతు, జయన్న, శేషాద్రి, మునెప్ప, ఈ రెడ్డి, మహదేవ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాల్మీకుల ఎస్టీ బిల్లు ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు కాదని జోష్యం చెప్పారు. 40 ఏళ్ల క్రితం సంఘాన్ని స్థాపించి సుదీర్ఘమైన పోరాటం చేశామని, 40 ఏళ్ల క్రితం నాతోపాటు సంఘాన్ని స్థాపించి పోరాటం చేసిన వారిలో అందరూ స్వర్గస్తులైనారని లక్ష్మణ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశామని ప్రతి జిల్లాలలో నియోజకవర్గాలలో వాల్మీకి బోయల సభలు సమావేశాలు ఏర్పాటు చేశామని, కొన్ని నియోజకవర్గాలలో వాల్మీకి బోయల సింహ గర్జనలు ఏర్పాటు చేశామని, అప్పట్లో వాల్మీకులు వేల సంఖ్యలో తరలి వచ్చి సభలను విజయవంతం చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నాయకులు వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కొరకు ఎన్నో త్యాగాలు చేశారని వారిని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కంటే ముందు దివంగత నేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాల్మీకి బోయల సంఘాన్ని స్థాపించి అప్పటినుంచి ఇప్పటివరకు గద్దెనెక్కిన ప్రతి ముఖ్యమంత్రిని





కలిశామని ప్రతి ముఖ్యమంత్రికి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించుటకు తగిన ఆవశ్యకతలను కూడా వివరించామని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఏ పార్టీ అధికారంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి అధికారంలో ఉన్న ఆ పార్టీకి గానీ ఆ ముఖ్యమంత్రికి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి వాల్మీకి బోయల జాతి కొరకు పోరాటం చేశామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు , ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వాల్మీకి బోయల స్థితిగతుల గురించి తెలుసు నని వీరిద్దరూ కలిసి మన ప్రధానమంత్రి మోడీకి ఒక్క మాట చెబితే చాలని పార్లమెంట్లో, రాజ్యసభలో, వాల్మీకుల ఎస్టీ బిల్లు తప్పకుండా పాస్ చేయిస్తారని రాష్ట్ర వాల్మీకి బోయలకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. ఇటీవల నేను రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తోను, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కే నాగబాబును కలిసి వాల్మీకి బోయల స్థితిగతులను వివరించి లెటర్ ప్యాడ్ లో మెమోరం ఇవ్వడం జరిగిందన్నారు. వారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చిద్దామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటినుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులను,బోయలను చైతన్య పరచుటకు గ్రామ కమిటీలు మండల కమిటీలు తాలూకా కమిటీలు జిల్లా కమిటీలు వేసి ప్రతి వాల్మీకులకు బాధ్యత అప్పగించి పెద్ద ఎత్తున వాల్మీకి, బోయల మహాసభ ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొంతమంది వాల్మీకి బోయల యువ నాయకులు సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అన్ని సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పాటు చేసి ఐకమత్యంతో పోరాటం చేస్తే పోరాటం బలంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తొందర్లో వారిని కలిసి అన్ని సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని లక్ష్మణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభకు వాల్మీకి ముఖ్య నాయకులు వెంకటేశులు, మణికంఠ, గోపాలు, బోడి స్వామి, శ్రీరాములు, నర్సింలు, ఉరుకుందు, హనుమేష్, వన్నూరి, శీను, శేఖర్,గోవిందు, చిన్న మా దేవా మరియు ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాక్స్ సీడ్స్ వారి మిరప రైతులకు అవగాహనా సదస్సు






కర్నూల్ (శ్రీచక్ర): మాక్స్ సీడ్స్ వారి ఆధికదిగుబడులు ఇచ్చే హైబ్రిడ్ మిరప రకం మాక్స్ సీడ్స్ వారి మిరప విత్తనాలతో అధిక దిగుబడులు సాధించుకోవచ్చని మాక్స్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండల కేంద్రమైన కొటకోండ గ్రామ శివారులో ఈశ్వరెడ్డి అనే రైతు మిరప పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహనా కల్పించారు హైబ్రిడ్ మిర్చి యజ్ఞ అనే రకము అన్ని రకాల తెగుళ్ళను మరియు చీడపిడలను తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తుందని తెలిపారు ఇ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విరగ కాసిన మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ నూతన వంగడాలైన యజ్ఞ అనే మిరప రకము సాగు చేసిన రైతులకు ఎకరాకు 30నుండి 40క్వింటాళ్ల వరకు పంట దిగుబడి సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమం లొ రైతు ఈశ్వరెడ్డి మాట్లాడుతూ ఇరకం నల్లికి మరియు అన్ని రకాల తెగుళ్లకు బాగా తట్టుకొని 30నుండి 40 క్వింటాల దిగుబడి వస్తుంది అని తెలిపాడు ఈ కార్యక్రమంలో మ్యాక్స్ సీడ్స్ సిబ్బంది ఏరియా సెల్స్ మేనేజర్ శేఖర్ రెడ్డి,సెల్స్ ఆఫీసర్ ,రామచంద్రరెడ్డి పాల్గొన్నారు వీరితో పాటు వివిధ గ్రామాల రైతులు కోటపాడు ,రెడ్డిపల్లె,పెరుసోముల ,అల వకోండ ,పెద్ద వెంతుల ,చిన్న వెంతుల ,కమ్మవారిపల్లి ,లక్ష్మి పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు మాక్స్ సీడ్స్ వారి యజ్ఞ మరియు ఇతర అన్ని రకాల విత్తనాలు శ్రీవేంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ మైదుకూరు నందు లభించును అని తెలిపారు

# మహాకుంభమేళాకు వెళ్లే నంద్యాల జిల్లా ప్రజలకు ప్రత్యేక రైళ్లు - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

కర్నూలు(శ్రీచక్ర):మహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభ మేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ట్రెయిన్ నెంబర్ 07117/07118 తిరుపతి - దానపూర్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 15-02-25 (శనివా రం) 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16-02-24 ఆదివారం రోజు సాయంత్రం 5:30 గంటలకు చేరుకుంటుందని, తదనం తరం మళ్ళీ తిరుగుప్రయానంలో 17-02-25 (సోమవారం) రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 19-01-25(బుధవారం) ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు,కాచిగూడ, నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చుననీ ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించు కోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.


## శ్రీశైల దేవస్థానంలో సహాయ ఇంజనీరుపై వేటు

విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి దేవస్థానంలో సహాయ ఇంజనీరుగా ఒప్పంద పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వి. రాజేశ్వరరావు నిన్నటి రోజు (07)న శ్రీశైలంలో తన నివాస గృహంలో శ్రీ ఎం. ఎ. రజాక్ అనే స్థానికుడితో కలిసి మద్యం సేవిస్తున్నట్లుగాను, సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వారిరువురిని పోలీస్ స్టేషన్ తరలించి, స్టేషన్కు బెయిల్ మంజూరు చేసినట్లుగాను దేవస్థానం దృష్టికి వచ్చినది.కాగా దేవదాయచట్టం 30/1987 అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం, మాంసాహారాన్ని భుజించడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ విషయమై క్షేత్రపరిధిలో పలుచోట్ల సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన శ్రీ వి. రాజేశ్వరరావు, సహాయ ఇంజనీరు వారిని విధుల నుంచి నిలుపుదల చేయడం జరిగింది.అదేవిధంగా సదరు మద్యం సేవించిన వ్యక్తులు ఇరువురిపైనా కూడా చట్టపరంగా కేసు నమోదు చేసి తగు దర్యాప్తు జరిపించవలసినదిగా దేవస్థాన భద్రతా విభాగం ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్, శ్రీశైలం వన్టేన్ పోలీస్ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భముగా ఈవో మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రపరిధిలో మద్యం సేవించుట, పొగత్రాగుట, జూదమాడుట, మత్తుపదార్థాలను సరఫరా చేయుట, విక్రయించుట, సేవించుట మొదలైనవి నిషేధము మరియు నిషిద్ధము.ఇందుకు భిన్నముగా వ్యవహరించిన సిబ్బంది అయినా, మరే ఇతర వ్యక్తులు అయినా చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయని కార్యనిర్వాహణాధికారి హెచ్చరించడమైనది.

# శ్రీశైల క్షేత్రంలో నేడుస్వర్ణరథోత్సవం

కర్నూలు(శ్రీచక్ర): దేవస్థానం వైదిక కమిటీ వారి సూచన మేరకు ప్రతిమాసములో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల స్వర్ణరథోత్సవం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. లోకకల్యాణార్థం ప్రతీమాసం ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. నేడు ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి బయలువీరభద్ర స్వామి ఆలయం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగును ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడు తాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడుతుంది.కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని (కార్యనిర్వహణాధికారి తెలియజేశారు

# శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి నిజ రూప దర్శనం



మంత్రాలయం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం సమీపంలోని కర్నాటక రాష్ట్రంలో వెలసిన శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి నిజ రూప దర్శనం భక్తులు చేసుకున్నారు. శనివారం ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యామాచార్ ఆధ్వర్యంలో, శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామికి నిర్మల్య అభిషేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామి నిజ రూప దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గురుభీమాచార్, అనంతాచార్, భారతీశాచార్ తదితర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రుడి నిజ బృందావన దర్శనం



మంత్రాలయం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఏకాదశి సందర్భంగా భక్తులు నిజ మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. శనివారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర ఆధ్వర్యంలో ఏకాదశి సందర్భంగా రాఘవేంద్ర స్వామి నిజ మూల బృందావనాన్నికి విశేష నిర్మల్య అభిషేకం చేసి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి నిజ మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# నేడు అపర్ణచే గోదా గోకులంలో అవధాన కార్యక్రమం



కర్నూలు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర): గోదాగోకులం, కర్నూలు నుండి సుప్రసిద్ధ అవధాని బులుసు అపర్ణచే గోదా గోకులం నందు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అవధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, ముద్రిక సాహితీ స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.భాస్కర్, కార్యక్రమ సమన్వయకర్త తోపుదుర్తి వేంకట్రామ్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నిషిద్ధాక్షరి -మారేడు రాముడు, సమస్య పూరణం డాక్టర్ తొగట సురేశ్ బాబు, వ్యస్తాక్షరి డాక్టర్ వీపూరి వేంకటేశ్వర్లు, దత్తపతి డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, ఆసువు గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, వర్ణన మాదినేని మధుసూదన్, వార గణనం విద్వాన్ మునీశ్వర రావు, అప్రస్తుత ప్రసంగం తోపుదుర్తి వెంకట్రావు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.వి.ఆర్.సాయి గోపాల్ , విశిష్ట అతిథిగా మత్స్యశాఖ కమిషనర్ కుమావత్ రామశంకర్ నాయక్, ఐ.ఎ.ఎస్., ఆత్మీయ అతిథిగా ఇండస్ మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కె.వి. రాజశేఖర్ పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ జిజ్ఞాసువులు, మాతృభాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# మంచి అవకాశాల కోసం వెంట పడాలి : మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 8 (శ్రీ చక్ర ) : మారుతున్న కాలానికి అనుగుణంగా మంచి అవకాశాల కోసం క్రీడాకారులు సాధన చేసి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక కర్నూలు క్లబ్ టెన్నిస్ కోర్టులో ఏర్పాటు చేసిన 8వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు తమ సాధనకు అనుగుణంగా విద్య, ఉద్యోగ అవకాశాలు ఉ ండే క్రీడలను ఎంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యం మానసిక వికాసం లభిస్తుందన్నారు. విద్యార్థులు నిరంతర శారీరక శ్రమ ద్వారా రాణిస్తే ఆరోగ్యం పెంపొందింది అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాసవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ధన్య, రాష్ట్ర సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా సంఘం కార్యదర్శి నవీన్ శావల్, గీత సంఘం ప్రతినిధులు రేవంత్, సురేష్, పిఈటీ లు చిన్న సుంకన్న, సుప్రియ, గీత, సుప్రియ ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన రత్న, సత్యగిరులు సత్యదేవుని నామస్మరణ తో మార్మోగిన రత్నగిరి

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ విజేతకు మంత్రి సుభాష్ ప్రశంసలు

### భారతదేశం కీర్తి నిలిపావంటూ కితాబు.



రామచంద్రపురం, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర)అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన నిహారికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్రపురం పట్టణానికి చెందిన కారుమూరి నిహారిక అత్యంత ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించి భారతీయ పతాకాన్ని రెపరెపలాడించింది. కొన్ని రోజుల క్రితం జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నిహారిక ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కిక్ బాక్సింగ్ శిక్షణకు అవసరమయ్యే కోచింగ్ కిట్టు కోసం మంత్రి సుభాష్ రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి, ఆశీర్వదించి, ప్రోత్సహించిన సంగతి తెలిసిందే. మంత్రి సుభాష్ మంచి మనసుతో ఇచ్చిన ఆర్థిక సహాయం, ఆశీస్సులుతో పాటు, క్రీడాకారిణి నిహారిక పట్టుదల, క్రీడా స్ఫూర్తి మూడు పతకాలు సాధనకు దోహదపడ్డాయి. గెలిచిన పతకాలతో నిహారిక శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాసం వద్దకు వచ్చి ఆశీస్సులు తీసుకుని, తన ఆనందాన్ని మంత్రి సుభాష్ తో పంచుకుంది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ నిహారికను అభినందించారు. రామచంద్రపురం పేరు ప్రఖ్యాతులు అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టావ్ అంటూ ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్తులో దేశం కోసం మరిన్ని పతకాలు సాధించాలని, భవిష్యత్తు కార్య సాధనలో తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈసందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ ప్రోత్సాహం, సహకారం పట్ల నిహారిక కుటుంబ సభ్యులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## గ్రీవెన్స్ సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు. మంత్రి వాసంశెట్టి వాసంశెట్టి సుభాష్.





రామచంద్రపురం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర)గ్రీవెన్స్ లో స్వీకరించిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. శనివారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యలను శాఖల వారీగా అధికారులకు పంపించడమే కాకుండా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడానికి అధికారులకు తగు సూచనలు చేస్తామని చెప్పారు.

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సేవా కార్యక్రమాలు అభినందనీయం

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేసిన సేవా కార్యక్రమాలు తెలుసుకొని అభినందనలు తెలిపారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భవిష్యత్తులో చేసే కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరబాద్ సిటి ఛైర్మన్ మారుపాక సతీష్ కుమార్, ఉమెన్ వింగ్ ఛైర్మన్ దుర్గ భవాని, వైస్ ఛైర్మన్ డా.ధను శ్రీ, ఓబీసీ సెల్ వెంకట్, ఎడ్యుకేషన్ సెల్ శ్యామ్ సుందర్, రఘు, గోవర్ధిని, రామాంజనేయులు పాల్గొన్నారు.








అన్నవరం , ఫిబ్రవరి 8 ( శ్రీచక్ర ) : రత్నగిరి వాసుడైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మాఘమాసం శనివారం మహా పర్వదినం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, తెల్లవారుజామున ఒంటిగంటకు గర్భాలయంలో ఉన్న శ్రీ స్వామి అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పట్టు వస్త్రములు ధరింపజేసి వివిధ రకముల సుగంధ భరితమైనతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భీష్మ ఏకాదశి మహా పర్వదినం కావడంతో శుక్రవారం రాత్రి నుంచి పలు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు తెల్లవారుజాము ఒంటిగంట నుంచి టికెట్లు విక్రయించగా, రెండు గంటలనుంచి వ్రతాలు ప్రారంభించారు. నాలుగు గంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభించారు. శ్రీ స్వామి వారి వ్రతం దర్శనార్థం విచ్చేసిన భక్తులతో వ్రత మండపాలు దర్శనం క్యూ లైన్ లు, కిక్కిరి సాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా వివిధ రకముల పుష్పములతో, విద్యుత్ దీపాలంకరణలతో, సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే భక్తులు తిలకించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రత్నగిరికి వచ్చిన భక్తులకుస్వామివారి దర్శనం అనంతరం పులిహోర, దద్దోజనం వితరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు, ఏఈఓ లు, దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు చేశారు . వివిధ రకాలైన పుష్పాలతో అలంకరించిన భీష్ముడు అవతారంలో ఉన్న కటౌట్ భక్తులను ఎంతో ఆకట్టుకుంది. కటౌట్ వద్ద ఫోటోలు తీసుకునేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు.

## నేడు పల్లిపాలెంలోకథా గౌరవ సభ

### ఉత్తమ కథా రచయితలకు పురస్కారాలు







కాజులూరు, ఫిబ్రవరి 8( శ్రీచక్ర)కాజులూరు మండలం పల్లెపాలెంలో మధునాపంతుల కామరాజు సాంస్కృతిక ప్రాంగణంలో ఆదివారం మధునాపంతుల వేంకటేశ్వర్లు(మధుశ్రీ) పల్లిపలెంలో కథా గౌరవ సభను నిర్వహించనున్నారు. పల్లి పాలెంలో మధునాపంతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగన ున్న ఈసభలో ఉత్తమ కథ రచయితలైనటువంటి ముగ్గురికి పారిదోషకం తోపాటు ఘనంగా సత్కారం చేయనున్నారు .వీరిలో నామిని సుబ్రహ్మణ్యం నాయుడు (తిరుపతి), డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మిదేవి (కాకినాడ), డాక్టర్ కాళ్లకూరి శైలజ(కాకినాడ)లకు కథా గౌరవ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ సభకు ఆంధ్రీకుటీరం ప్రతినిధి, కవి మధునాపంతుల సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించనున్నారు. కాగా గత మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ముగ్గురు చొప్పున ఉత్తమ కథారచయితలకు ఈ సత్కారాలు చేయడం ఆనవాయితీగా జరుగుతుంది. అందులో భాగంగా ఆదివారం ఉదయం పదిగంటలకు ప్రారంభమయ్యే సభలో సాహితీ ప్రియులు తదితరులు అందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని మధునాపంతుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధునాపంతుల కిరణ్, కార్యదర్శి ఎం.వి. చలపతి రావు లు ఈమేరకు శనివారం తెలియజేశారు.

## ఢిల్లీ పీఠం బిజెపి దక్కించుకోవడం హర్షనీయం

### మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వి.వాసు వెల్లడి
### అభివృద్ధి వైపే మొగ్గ చూపిన ఢిల్లీ ప్రజలు
### పనబాక.కోటేశ్వరరావు



కోట ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) : ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ దక్కించుకోవడం హర్షనీయమని వి.వాసు అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వి.వాసు ఆధ్వర్యంలో బిజెపి విజయోత్సవ కార్యక్రమ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠం బిజెపి దక్కించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడు నోచుకోని అభివృద్ధిని ప్రస్తుతం బిజెపి పాలనలో మరెంతగానో అభివృద్ధి ఉంటుందని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉపయోగకరమైన సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోట మండల పార్టీ అధ్యక్షులు వాసు, మారం.బాలాజీ,మహేష్,నికేష్, సుబ్బారావు,తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్ ను శుభ్రం చేస్తే ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటారు



కోట ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) : కోట మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మెయిన్ రోడ్డు ప్రక్కనే ఉన్న బస్ షెల్టర్ నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం బస్సు షెల్టర్ నిర్మాణం సక్రమంగా ఉండినా కూడా ఎవరికీ ఉపయోగం లేకుండా పోవడం ఆశ్చర్యకరంగా ఉంది. గతంలో కేంద్ర మంత్రి వర్యులు పనబాక.లక్ష్మి ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ ను నిర్మించడం అందరికీ తెలిసిందే. అయితే ఆ బస్సు షెల్టర్ అపరిశుభ్రంగా ఉండడంతో ప్రయాణికులు ఎవరూ కూడా దాని వైపు చూసే వారు కరువయ్యారు. అయితే నిరంతరం పలు శాఖ అధికారులు, సిబ్బంది కార్యాలయాలకు వస్తుంటారు పోతుంటారూ... బస్సు షెల్టర్ కు ఎదురుగా రోడ్డు ప్రక్కనే ఎండకు,వానకు బస్సులు కోసం ఎదురు చూస్తుంటారు. ప్రధానంగా తాహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో,అంగన్వాడి,ఎస్టీ బాల సదన్ వసతి గృహం,ఎస్సీ బాలికల హాస్టల్, అగ్నిమాపక కేంద్రం,కోర్టు సెంటర్,పోలీస్ స్టేషన్,హౌసింగ్ కార్యాలయం,వెలుగు కార్యాలయం,ఎంఈఓ కార్యాలయం,బీసీ బాలుర హాస్టల్ లకు అధికారులు, సిబ్బంది విధులు నేపథ్యంలో తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో అపరిశుభ్రంగా ఉన్న బస్సు షెల్టర్ ను శుభ్రం చేసి ప్రయాణికులుకు సౌకర్యవంతంగా ఉండడానికి పంచాయితీ పాలకులైనా,అధికారులైనా స్పందిస్తే మంచిదని పలువురు ప్రయాణికులు కోరుకుంటున్నారు. మరీ ఎవరు స్పందిస్తారో వేచి చూడాలి. బస్ షెల్టర్ ను శుభ్రం చేస్తే ప్రయాణికులు ఉపయోగించుకుంటారుఅపరిశుభ్రంగా ఉన్న బస్సు షెల్టర్ ను పంచాయతీ పాలకులు శుభ్రం చేస్తే ప్రయాణికులు సక్రమంగా ఉపయోగించుకుంటారు. ప్రతిరోజు నిరంతరం మరెంతో మ అధికారులు, సిబ్బంది విధులు వెళ్తుంటారు. బస్ షెల్టర్ ను పరిశుభ్రం చేస్తే ప్రయాణికులు సక్రమంగా ఉపయోగించుకుంటారు.





## ఐదేళ్ల విధ్వంశాన్ని చక్కదిద్దే బాటలో కూటమి పాలన.....!

### ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను బలపరచండి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



.రామచంద్రపురం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర)ఐదేళ్ల వైకాపా పాలనతో జరిగిన ఆర్థిక నష్టాన్ని ఏడు మాసాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వనీ చక్కదిద్దే విధంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా రామచంద్రపురం హౌసింగ్ బోర్డు కాలనీలో మంత్రి సుభాష్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మంచి నాయకుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కూటమి ప్రభుత్వానికి మద్దతును కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు విజన్ -2047 నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి విద్యా వంతులు,ప్రజలు మద్దతు, సహకారం అవసరమని అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి :గూడూరు డిఎస్పి గీతా కుమారి

కోట ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గూడూరు డిఎస్పి గీతా కుమారి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలం లోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో వైన్ షాప్ ఎదురుగా రోడ్డు ప్రక్కనే ఉన్న ప్లాస్టిక్ వస్తువులను తొలగించడం జరిగింది. అనంతరం డిఎస్పి గీతాకుమారి విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అందులో భాగంగానే రోడ్డు ప్రక్కనే ఉన్న ప్లాస్టిక్ వస్తువులను తొలగిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలుబహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియులు మద్యం సేవించి ఇష్టానుసారంగా వీధుల్లో,రోడ్లపై అసభ్య పదజాలంతో ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తంతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష,కోటఎస్సై పవన్ కుమార్,ఏఎస్ఐ శోభారాణి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కోటేశ్వరరావు,శ్రీహరి లు ఉన్నారు.



# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....

విజయవాడ, ఫిబ్రవరి 8,(శ్రీచక్ర) వైఎస్ జగన్ జనవరి 11న లండన్ వెళ్లి ఫారిన్‌లో లాంగ్ బ్రేక్ తీసుకున్న తర్వాత యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియా వస్తూనే డైరెక్ట్ హైదరాబాద్ లేదంటే విజయవాడ కాదు.. బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. యలహంక ప్యాలెస్ వెళ్లారు. తాజాగా అమరావతి వచ్చారు. సో ఇప్పుడు మ్యాటర్ జగన్ లండన్ టూర్ కాదు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో విజయవాడ నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలతో భేటీ నిర్వహించడం, అందులో చెప్పిన మాటల చుట్టూ ఇప్పుడు రాజకీయం గరంగరంగా మారింది.ఈసారి వచ్చే జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తానన్నారు. గతంలో పార్టీ శ్రేణులకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వ లేకపోయానన్నారు. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేయలేకపోయా. మొదటే ప్రజలే గుర్తొచ్చారు.. వారికోసమే తాపత్రయపడ్డానన్నారు. ఇప్పుడు కార్యకర్తల్ని చంద్రబాబు సర్కార్ పెడుతున్న ఇబ్బందులు చూస్తున్నానని, వారికి అండగా ఉంటానన్నారు. ఇప్పుడు వస్తున్న క్వశ్చన్ ఏంటంటే ఇన్నాళ్లూ కార్యకర్తల్ని ఎందుకు పట్టించుకోలేదు? విపక్షంలో ఉన్నప్పుడే గుర్తొచ్చారా అన్న పాయింట్స్ తెరపైకి వస్తున్నాయి. అంతే కాదు.. మాజీ సీఎం జగన్ మళ్లీ కలల్లో తేలిపోతున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైంది. మనిషి మారలేదా అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఏపీని వైసీపీ 30 ఏళ్ల పాటు పాలిస్తుందని, కథ మార్చేస్తామని అంటున్నారు.ఇప్పుడు జగన్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన క్లియర్ కట్ సందేశం ఏంటంటే.. కేసులకు భయపడొద్దు, జైల్లో పెట్టినా తగ్గొద్దు.. రెట్టించిన ఉత్సాహంతో పార్టీకోసం పని చేయాలంటున్నారు. నిజానికి ఇదే కార్యకర్తల కోసం తన తొలి టర్మ్ పాలనలో ఏమీ చేయలేదని జగన్ ఒప్పుకున్నా.. మనస్ఫూర్తిగా చెప్పలేని విషయాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి పవర్ లో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎవరినీ పెద్దగా అనుమతించలేకపోయారు.నిజానికి ఏ లీడరైనా గెలవాలంటే ముఖ్య కారణం గ్రౌండ్ లెవెల్‌లో పని చేసే కార్యకర్తలే. కానీ వైసీపీలో మాత్రం గత ఐదేళ్లు పూర్తిగా రివర్స్. రావాలి జగన్.. మమ్మల్ని కలవాలి జగన్ అంటూ ఒక దశలో కార్యకర్తలు తాడేపల్లి ప్యాలెస్ ముందు నినాదాలు కూడా చేశారు. వైసీపీ ఓడిన తర్వాత కూడా వెళ్లి కలుద్దామన్న వారికి చుక్కెదురు తప్పలేదు. ఇంకా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాడేపల్లి ప్యాలెస్ ముందున్న రోడ్లలో ఆంక్షలు తొలగిపోయి సామాన్య జనం రాకపోకలకు వీలు కల్పించారు. గతంలో ఫొటోలు, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే జనాన్ని రోడ్డుపైకి పోలీసులు అనుమతించే వారు. అదీ పరిస్థితి. నిజానికి జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. అక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించడం లేదు. కావాల్సినంత నెంబర్ లేకపోయినా ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రస్తుతం 11 సీట్లే వైసీపీకి ఉన్నాయి.ఇలాగే చేస్తే ఆ 11 మందిలో కూడా ఉండేదెవరో.. ఊడేదెవరో అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే సభలో విపక్షం ఉండాలి. అప్పుడే ప్రజా సమస్యలపై చర్చ



జరుగుతుంది. కానీ తాను మీడియా ముందే అధికార పక్షాన్ని నిలదీస్తానని జగన్ పట్టుబట్టుక్కూర్చున్నారు. లేటెస్ట్ గా సభలో సీఎం మాట్లాడినంత టైం ఇస్తారా అని క్వశ్చన్ చేస్తున్నారు జగన్. సభలో ఎదురెదురుగా కూర్చుని ఫైటింగ్ చేసుకోవాల్సిన పని లేదని కొత్త ఫార్ములా వినిపిస్తున్నారు. జగన్ 2.0 అంటే ఉన్న 11 సీట్లు కూడా ఖతమే అని టీడీపీ నేతలు కౌంటర్లు వేస్తున్నారుప్రతిపక్షంలో ఉంటే కేసులు మీద పడుతాయి.. అధికారంలోకి వస్తే పోతాయి ఇదే ఫార్ములాతో మాజీ సీఎం జగన్ ఉంటున్నారు. వైనాట్ 175 అన్నారు. తీరా 11కు పరిమితం అయ్యారు. దారి కనిపించడం లేదు. అందుకే కార్యకర్తల రాగం అందుకున్నారా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్ ప్రతిపక్షంలోకి షిఫ్ట్ అయ్యాక.. మాటి మాటికి బెంగళూర్ టూర్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు. ఎవరెవరితో భేటీలు జరుపుతున్నారో తెలియదు. అంతా సీక్రెట్. ఒకప్పుడు చంద్రబాబు, పవన్ మాటి మాటికి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారంటూ విమర్శలు చేసిన జగన్.. ఇప్పుడు అదే రూట్ లో వెళ్తున్నారు. యలహంక ప్యాలెస్‌లో మకాం వేస్తున్నారు. దీనిపైనా అధికార కూటమి పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులు, అక్రమాలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కూటమి ప్రభుత్వం విచారణలకు ఆదేశిస్తోంది. లేటెస్ట్‌గా లిక్కర్ కేసులో అక్రమాలు వెలుగులోకి తెచ్చేందుకు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకూ మద్యం విధానం ముసుగులో ఏం జరిగింది. ఎవరెవరు ఎంత నొక్కారన్న విషయాలపై సిట్ తేల్చబోతోంది. ఇదే కేసుపై గతేడాది సెప్టెంబర్ 23న ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు, బినామీలకు నిర్దేశిత కమీషన్లు చెల్లించిన మద్యం సరఫరా కంపెనీలకే అత్యధిక శాతం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సో దీనిపై పాలకు పాలు నీళ్లకు నీళ్లు తేల్చేయబోతున్నారు. దీనిపైనా జగన్ గరం గరం అవుతున్నారు. మద్యం లింకులకు తమ పార్టీ వాళ్లకు ఏం సంబంధం అంటున్నారు.ఇప్పటికే వైసీపీలో చాలా మందికి కేసుల భయం పట్టుకుంది. నందిగం సురేశ్, కుక్కల విద్యాసాగర్, బోరుగడ్డ అనిల్ లాంటి వారు జైలుకెళ్లారు. సజ్జల విచారణ ఎదుర్కొన్నారు. కేసులు.. కోర్టులు విచారణలంటూ తిరుగుతున్నారు. ఇంకొందరైతే రాష్ట్రం వదిలేసి తమ సొంత పనులు చూసుకునేందుకు వెళ్లిపోతున్నారంటున్నారు. సిచ్యువేషన్ ఇలాగే ఉంటే పార్టీ సంగతేంటన్న ప్రశ్నలూ వస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో గుర్తు చేసుకోవాలని మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు.నాయకుడు ఒకటి చెప్పారంటే దాన్ని కచ్చితంగా ఫాలో అయి అందరికీ ఆదర్శంగా ఉండాలి. కానీ జగన్ విషయంలో అలా జరగడం లేదు. ప్రభుత్వాన్ని నిలదీస్తానంటున్న మాజీ సీఎం అసెంబ్లీకి మాత్రం వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 190 ప్రకారం 60 రోజుల పాటు ఒక ఎమ్మెల్యే సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే, సభ అతని స్థానాన్ని ఖాళీగా ప్రకటించవచ్చని చెబుతోంది. అయితే 60 రోజుల వ్యవధిని లెక్కించడంలో, సభను ప్రోరోగ్ చేసిన లేదా వరుసగా నాలుగు రోజుల కంటే ఎక్కువ కాలం వాయిదా వేసిన కాలానికి లెక్కలోకి తీసుకోవద్దన్న నిబంధన ఉంది. సో వేటు పడకుండా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి టెక్నికల్‌గా సంతకం చేసి వెళ్లేలా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. మొత్తంగా గత ఐదేళ్లలో ఎలా విధ్వంసం చేశారో కూటమి పార్టీలు లెక్కలతో సహా వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# మంత్రి సుభాష్ కు డేంజర్ బెల్స్



విజయవాడ, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబంధించి ఓ వివాదంలో ఇదే జరిగింది. తాము మంత్రి సుభాష్ మనుషులమని ఏం చేసుకుంటారో చేసుకోండని డైరెక్ట్‌గా తహసీల్దార్‌నే బెదిరించారట. అసలు విషయం ఏంటంటే... పి.గన్నవరంలో గోదావరి చెంతన ఇసుక తవ్వుతున్న జేసీబీని తహసీల్దార్ పల్లవి సీజ్ చేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న కొందరు యువకులు వారిపై విరుచుకుపడ్డారు. మంత్రి మనుషులమని దుర్భాషలాడారని అక్కడి అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంబాజీపేటకు చెందిన ఓదళిత యువకుడిని సుభాష్ అనుచరులమని కొందరు అమలాపురంలో చావబాదారు.. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి సుభాష్ నీ ప్రవర్తన మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇలా అనేక ఘటనలో మంత్రి సుభాష్ పేరుతో ముడిపడి ఉండడం మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలోనూ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతోంది.. ఓ భూమిని కబ్జా విషయంలో సుభాష్ అనుచరులు కీలకంగా ఉన్నారన్నది ఓ కుటుంబం తీవ్రంగా ఆరోపించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని వసూళ్లపర్వం మొదలుపెట్టినట్లు మంత్రి ముఖ్య అనుచరుడిపై మంత్రి సుభాష్ అనుచరులు దందా చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేయించినట్లు సమాచారం. వీటన్నింటికి తోడు శాఖాపరంగా కూడా సుభాష్‌పై చంద్రబాబు సానుకూలంగా లేరని చెబుతున్నారు. మంత్రిమండలి సమావేశంలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆయన ఆఖరి స్థానంలో ఉండటం దీనికి నిదర్శనం అంటున్నారు. ఇలా ఇంటా బయట తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు సుభాష్

# ఆ ముగ్గురిలో ఎవరికి...ఉత్తరాంధ్ర పీఠంపై ఆశలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. దీంతో ఫ్యాన్ పార్టీలో ఆయన శకం ముగిసింది. ఆయన రాజీనామాతో ఉత్తరాంధ్ర నేతలు సంబరాలు చేసుకున్నారు. స్థానికేతర నాయకుడ్ని తమ నెత్తిన రుద్దుతున్నారంటూ కొందరు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి వెళ్లిపోవడంతో నేతలు రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈసారి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవి తమ ప్రాంతం వారికి దక్కుతుందనే ఆలోచనలో ఉన్నారు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నేతలు.ఈ పదవికి ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు నేతలు పోటీపడుతున్నారట. తొలుత ఈ పదవి వైవీ సుబ్బారెడ్డి అప్పగించాలని ప్లాన్ చేసిందట వైసీపీ హైకమాండ్. కాకపోతే ఉత్తరాంధ్ర నేతల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనట్టు సమాచారం. వైవీ హయాంలో కేవలం రెండు సీట్లకు పార్టీ పరిమితమైందని, ఆయనకు ఇస్తే కేడర్ చెదిరిపోయే ప్రమాదముందని నేతలు అధిష్టానం వద్ద ప్రస్తావించారట. ఆ పదవికి ఉత్తరాంధ్ర నేతలను నియమించాలనే ఆలోచన చేస్తోంది.ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ పదవికి ముగ్గురు నేతలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మాజీ మంత్రులే కావడం గమనార్హం. ఒకరు ధర్మాన ప్రసాదరావు, మరొకరు బొత్స సత్యనారాయణ, ఇంకొకరు గుడివాడ అమర్నాథ్. తొలుత ఈ పదవిని ధర్మాన ప్రసాదరావు లేదా కృష్ణదాస్‌కు ఇవ్వాలని భావించిందట. తర్వాత ఏమైందోగానీ వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఓటమి తర్వాత ప్రసాదరావు పార్టీలో యాక్టివ్‌గా లేరు. కేడర్‌ను పలకరించిన పాపాన పోలేదు. జగన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆందోళన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఆ పదవి ఇచ్చినా న్యాయం చేస్తారన్న నమ్మకం నేతల్లో కనిపించలేదు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వెలుగులోకి వచ్చింది. తొలుత ఆయనను ఆ పదవి ఇవ్వాలని భావించినా, ఎందుకోగానీ ఆ పార్టీ వెనక్కి తగ్గిందని సమాచారం. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు తప్పితే.. నేతలు, కేడర్‌తో ఆయనకు అంతగా సంబంధాలు లేవన్నది వైసీపీ అంతర్గత రిపోర్టులో తేలిందట. దీంతో ఆయన్ని పక్కన పెట్టేసినట్టు తెలుస్తోంది.ఇక మూడో వ్యక్తి మాజీ మంత్రి, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పదవి ఆయనకు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండలిలో అడుగుపెట్టడం, ప్రతిపక్ష నేతగా కేబినెట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. ఆ తరహా హోదా వైసీపీలో కేవలం బొత్సకు మాత్రమే ఉంది.బొత్స సామాజిక వర్గం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలంగా ఉంది. నేతలను సమన్వయం చేసి కలిసి పని చేసిన నేతగా ముద్ర ఉంది. ఆయనకు ధీటైన నేత లేకపోవడంతో కలిసి రావడం ఖాయమని అంటున్నారు. రేపో మాపో ఉత్తర్వులు రావచ్చన్నది బొత్స మద్దతుదారుల మాట. మరి హైకమాండ్ బొత్సకు ప్రయార్టీ ఇస్తుందా?ఎలాగూ ప్రతిపక్ష నేతగా ఉండడంతో మరొకరికి ఆ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉందా? ఇలాంటి ప్రశ్నలు ఉత్తరాంధ్ర నేతలను వెంటాడుతున్నాయి. కాకపోతే కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. గడిచిన పదేళ్లు ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవిని దగ్గరవాళ్లుకు మాత్రమే ఇచ్చారు జగన్. ఇప్పుడు అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్యర్యపోనకర్లేదని అంటున్నారు. మొత్తానికి ఈ గాసిప్స్‌కు తెరపడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు మరీ

## టీడీపీలో జగన్ పై చర్చోపచర్చలు

కాకినాడ, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) , సీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయడం ఎంత మాత్రం తగదని టీడీపీ సీనియర్ నేతలు సూచిస్తున్నారు. జగన్ మీద కేవలం విమర్శలు చేస్తే సరిపోదని తాము చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కూడా చెబుతున్నారు. జగన్ అండర్ ఎస్టిమేట్ వేస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని కూడా హెచ్చరిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. జగన్ ను సాదాసీదాగా వదిలేసే నేత మాత్రం కాదు. జగన్ అన్ని రకాలుగా బలంగానే ఉన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసినా నలభై శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయంటే ఎంత స్ట్రాంగ్‌గా నియోజకవర్గాల్లో పాతుకు పోయారో వేరే చెప్పాల్సిన పనిలేదు.నిజానికి జగన్ బలం లీడర్లు కాదు. క్యాడర్. ఓటు బ్యాంకు. జగన్ కు ఇప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక మైన ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకున్నారు. 2014 నుంచి ఆ ఓటు బ్యాంకు చెక్కు చెదరడం లేదు. పైగా పెరగడమే తప్పించి తగ్గడం అనేది జరగదన్నది కూటమి నేతలకు తెలియంది కాదు. నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో పాటు నేతలు కూడా ఉన్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా బలవంతులైన వారు న్నారు. సామాజికవర్గం పరంగానూ, ఆర్థికంగానూ బలమైన నేతలుండటం ఫ్యాన్ పార్టీకి ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అంతే తప్ప అలా గాలికి వచ్చి ఇలా వెళ్లిపోయే నేత కాదన్నది చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే జగన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.. తమ పార్టీలకు చెందిన ఓటు బ్యాంకు ప్రతి ఎన్నికల్లో మారుతుంటుంది తప్పించి జగన్ ది స్ట్రాంగ్ అయిన ఓటు బ్యాంకు. రాజశేఖర్ రెడ్డి ఏర్పరచిని ఓటు బ్యాంకును కొల్లగొట్టడమంటే అంత ఈజీ కాదన్న విషయం అందరికీ తెలుసు. అదే సమయంలో బేస్ లెవెల్లో కరుడు కట్టిన కార్యకర్తల బలం కూడా అదనం కావడంతో పాటు జగన్ ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనడం అంత సులువు కాదు. అందులోనూ ఒంటరిగా పోటీ చేసి గెలుపొందడం సాధ్యం కాదన్నది ఇటు చంద్రబాబుకు, అటు అడ్డుకోవడానికి కూటమి ని కంటిన్యూ చేయడం తప్ప మరోదారి వారికి లేదు. అందుకే జగన్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సీనియర్ నేతలు పదే పదే చెబుతున్నారు. జగన్ కు ఉన్న ఇమేజ్ ను కూడా తగ్గించాలనుకోవడం వృథా ప్రయాసే అవుతుందని, అందువల్ల మొన్నటి ఎన్నికల్లో పోలయిన ఓట్లు పక్కకు పోకుండా చూసుకోవడం, కూటమి పార్టీ క్యాడర్ ను కలసికట్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాల్సి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది.

## అన్నమయ్య జిల్లాలో వేడెక్కిన గ్రూపు రాజకీయాలు

రాయచోటి, ఫిబ్రవరి 8:(శ్రీచక్ర) గూపు రాజకీయాలకు అన్నమయ్య జిల్లా పెట్టింది పేరు . అధికార టిడిపితో బాటు వైకాపా లో రోజురోజుకు ఈ గ్రూపు రాజకీయాలు పెరిగిపోతున్నాయి .దీంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి .చివరకు జనసేన బీజేపీ లలో కూడా గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి అంటే అన్నమయ్య జిల్లాలో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, కోడూరు ,పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో రాయచోటి, కోడూరు, పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు టిడిపి కైవసం చేసుకోక, రాజంపేట, తంబళ్లపల్లెలో వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. ముఖ్యంగా అన్ని నియోజకవర్గాలలో అధికార టిడిపి లోనే గ్రూపు రాజకీయాలు ఎక్కువగా నడుస్తున్నాయి .ముఖ్యంగా రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ,నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రసాద్ బాబుల మధ్య వర్గ పోరు రోజురోజుకు పెరుగుతోంది.చివరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి నాయకుల్లో వర్గ పోరు తీవ్రతరంగా మారింది. మండలాల్లో నాయకులు సైతం గ్రూపు రాజకీయాలకు దిగుతున్నారు .మరీ ముఖ్యంగా ఈ వర్గ పోరు గ్రామాలను తాకింది. దీంతో రాయచోటి నియోజకవర్గం లోని తెలుగుదేశం నాయకుల్లో తలెత్తిన వర్గపోరుతో కార్యకర్తలు నాయకులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నామని వాపోతున్నారు .అలాగే టిడిపి తో పాటు వైకాపాల్లోనూ వర్గ పోరు మొదలైంది .మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ వీడి వైకాపాలో చేరిన రమేష్ రెడ్డి మధ్య వర్గ పోరు ప్రారంభమైందని నియోజకవర్గంలోని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు.

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8(శ్రీచక్ర) , విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు.అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది.కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు.2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాస్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి.ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు.పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## అదే టీమిండియాకు సమస్యగా మారింది: కపిల్ దేవ్

కెప్టెన్ రోహిత్ శర్మ వైఫల్యమే టీమిండియాకు సమస్యగా మారిందని దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. కెప్టెన్ విఫలమైతే ఆ ప్రభావం జట్టుపై పడుతుందని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం జట్టు అన్‌సెటిల్‌గా ఉందని, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయానికి కుదురుకోవాలన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. గత 6 నెలలుగా రెండు ఫార్మాట్లలో కలిపి రోహిత్ శర్మ 16 ఇన్నింగ్స్‌ల్లో 166 పరుగులు చేశాడు.గత 10 ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేదు. అతను చివరిసారిగా గతేడాది అక్టోబర్‌లో అర్థ శతకం సాధించాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. 2 పరుగులే చేసి అనవసర



షాట్‌తో పెవిలియన్ చేరాడు.తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గురించి మాట్లాడిన కపిల్ దేవ్.. రోహిత్ శర్మ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు. అప్‌కమిగింగ్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టుకు కపిల్ దేవ్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. మెరుగైన ప్రదర్శన చేసి జట్టును విజేతగా నిలబెట్టాలని ఆకాక్షించారు. 'రోహిత్ శర్మ స్టార్ ఆటగాడు. అతను త్వరగా ఫామ్ అందుకోవాలి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కూడా గుడ్ లక్. జట్టు సెట్ అవ్వడానికి కాస్త సమయం పడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నాటికి అంతా సెట్ అయిపోవాలి.దేశమంతా జట్టు మెరుగైన ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇటీవల కాలంలో భారత జట్టు బాగా ఆడుతోంది. కానీ కొన్నిసార్లు జట్టు కుదురుకున్నట్లు అనిపించలేదు. ఎప్పుడైతే కెప్టెన్ విఫలమవుతాడో ఆ ప్రభావం జట్టుపై పడుతోంది. జట్టు సరిగ్గా ఆడకపోతే అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తారు. అయితే, టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత అభిమానులు భారత జట్టుకు బ్రహ్మరథం పట్టారు. అలాంటి సీన్‌ను నా జీవితంలో చూడలేదు. ఆడకపోతే మాత్రం తీవ్రంగా విమర్శిస్తారు. అందుకే ఆటగాళ్లను ఎక్కువగా ప్రశంసించవద్దు. ఎందుకంటే ఆ తర్వాత వచ్చే అంచనాలను ఆటగాళ్లు తట్టుకోలేరు.వెన్నుగాయంతో బాధపడుతున్న జస్‌ప్రీత్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడు. గత రెండేళ్లుగా మరే ఇతర పేసర్ కూడా క్రికెట్‌పై ఇంతలా ప్రభావం చూపలేదు. గతంలో అనిల్ కుంబ్లే కూడా ఇలా గాయాల బారిన పడితే ఆ ప్రభావం జట్టుపై ఉండేది. ఇప్పుడు బుమ్రా కూడా అంతటి ప్రభావం చూపుతున్నాడు. అతను ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆశిస్తున్నా.'అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై శనివారం ఎన్‌సీఏ రిపోర్ట్ ఇవ్వనుంది. ఆదివారం ఇంగ్లండ్‌తో రెండో వన్డే జరగనుండగా.. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.


## రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేస్తే బెటర్: సంజయ్ బంగర్

పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమమని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఏం చేసినా పరుగులు రాని దశను ఎదుర్కొంటున్నాడని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రాక్టీస్ చేయడం ఆపేసి, విశ్రాంతి తీసుకోవడం బెటరని తెలిపాడు.గత 6 నెలలుగా రోహిత్ శర్మ పరుగులు చేయలేకపోతున్నాడు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ మూడు మ్యాచ్‌లు ఆడి 31 పరుగులే చేశాడు. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలోనూ అదే తడబాటు కొనసాగించిన రోహిత్.. తాజాగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. 7 బంతుల్లో 2 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు రోహిత్ శర్మ వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.హిట్ మ్యాన్ బ్యాటింగ్ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సంజయ్ బంగర్ అతను ప్రాక్టీస్ మానేసి తన పాత బ్యాటింగ్ వీడియోలు చూడాలని చెప్పాడు. పరుగుల కోసం అతిగా ఆలోచించవద్దని సూచించాడు. 'ప్రస్తుతం ఏం చేసినా పరుగులు రాని దశను రోహిత్ శర్మ ఎదుర్కొంటున్నాడు. కొన్నిసార్లు అతి ప్రాక్టీస్ కూడా నష్టం చేస్తోంది. ఇలాంటి దశలో ప్రాక్టీస్ ఆపేసి విశ్రాంతి తీసుకోవడం ఉ



త్తమం.ఒంటరిగా తాను అద్భుతంగా ఆడిన వీడియోలను చూడాలి. అప్పుడెందుకు బాగా ఆడానో అర్థం చేసుకోవాలి. కొన్నిసార్లు ఇలా చేయడం ఫలితాన్ని ఇస్తోంది. రిథమ్ అందుకోవడానికి ఉపయోగపడుతోంది. అలా కాకుండా రన్స్ కోసం ప్రయత్నిస్తే పరిస్థితి మరింత దిగజారుతోంది. పరుగుల కోసం రోహిత్ శర్మ అతిగా ఆలోచించవద్దు'అని సంజయ్ బంగర్ సూచించాడు.ఇంగ్లండ్‌తో రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లో రాణించడం రోహిత్ శర్మతో పాటు టీమిండియాకు కీలకం. లేదంటే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అద్భుతమైన ఆరంభం దక్కితేనే టీమిండియా భారీ స్కోర్లు చేయగలుగుతోంది.

## హవ్వా.. టీమిండియాలో ఎక్స్ ఫ్యాక్టర్‌కు చోటు లేదా?: రికీ పాంటింగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో సుస్థిర స్థానం లేకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆస్టేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అన్నాడు. ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో అనూహ్య పరిస్థితుల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 59) అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే విరాట్ కోహ్లీ గాయపడటంతోనే తనకు ఈ మ్యాచ్‌లో అవకాశం దక్కిందని మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.జట్టులో చోటు లేదని రాత్రి సినిమా చూస్తుండగా.. కెప్టెన్ రోహిత్ శర్మ ఫోన్ చేసి ఆడే అవకాశాలు ఉన్నాయని తెలిపాడని, దాంతో సినిమా చూడటం ఆపేసి పడుకున్నానని వెల్లడించాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన పాంటింగ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. టీమిండియాలో శ్రేయస్ అయ్యర్ ఎక్స్ ఫ్యాక్టర్ అని తెలిపాడు.'భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు లేదంటేనే ఆశ్చర్యంగా ఉంది. అతను వన్డే ప్రపంచకప్ 2023లో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. నిలకడగా రాణిస్తూ.. మిడిలార్డర్‌లో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడని భావించా. అతనికి గాయమై జట్టుకు దూరమయ్యాడనేది వాస్తవం. కానీ దేశవాళీ క్రికెట్‌లో చక్కటి ప్రదర్శన చేశాడు. దాంతో తుది జట్టులో చోటు ఖాయమని భావించా.కానీ అయ్యర్ వ్యాఖ్యలు షాక్‌కు గురి చేశాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు శ్రేయస్ అయ్యరే కీలకమవుతాడు. నెమ్మదైన వికెట్లపై అతను అద్భుతంగా ఆడుతాడు. అలాగే స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటాడు.'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.ఎఔఆ లబ ఇఔఉ: అందుకే విరాట్ కోహ్లీ ఆడటం లేదు: రోహిత్ శర్మ"ఎఔఆ లబ ఇఔఉ: అందుకే విరాట్ కోహ్లీ ఆడటం లేదు: రోహిత్ శర్మ"రికీ పాంటింగ్ ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ కోచ్‌గా వ్యవహరించనున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్ అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి పాంటింగ్‌ను తప్పించింది. దాంతో అతను పంజాబ్‌కు మారాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను రూ. 26.75 కోట్ల భారీ ధరకు పాంటింగ్ కొనుగోలు చేసి సారథ్య బాధ్యతలు చేపట్టాడు.

### అతను మూడు సెంచరీలు చేస్తాడు: సురేశ్ రైనా

పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మూడు శతకాలు సాధిస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా జోస్యం చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విజయం సాధించి ఈ సిరీస్‌లో శుభారంభం చేసింది.అయితే ఈ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. మోకాలి గాయంతో అతను ఈ మ్యాచ్ ఆడలేదు. అతని స్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆదివారం జరిగే రెండో వన్డేలో కోహ్లీ బరిలోకి దిగే అవకాశం ఉంది. కోహ్లీ రాకతో జైస్వాల్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఇక కోహ్లీ గత కొద్ది రోజులుగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు.అతనితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పరుగులు చేయలేకపోతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఈ ఇద్దరి వైఫల్యం ఆందోళనకు గురి చేస్తోంది. సురేశ్ రైనా మాత్రం కోహ్లీ మూడు శతకాలతో చెలరేగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. మరో నాలుగేళ్ల పాటు అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతాడని చెప్పాడు.'ఆటగాడిగా విరాట్ కోహ్లీ సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. అతను మరో నాలుగేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడగలడు. వన్డే క్రికెట్‌లో అతను నిలకడగా ఆడుతాడు. అతని ఈ ఫార్మాట్ ఆడటం చాలా ఇష్టం.ఐసీసీ టోర్నీల్లోని నాకౌట్ మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి మెరుగైన రికార్డ్ ఉంది.

## కోహ్లీ రాకతో మారిపోయిన టీమిండియా ప్లేయింగ్ చీఎ.. ఆ ప్లేయర్‌కు షాకిచ్చిన బీసీసీఐ?




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ ఒడిశాలోని కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరగనుంది. ఫిబ్రవరి 9న జరిగే మ్యాచ్ నాటికి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తిరిగి ఫిట్‌గా మారవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్‌తో జరిగే రెండో వన్డేలో విరాట్ కోహ్లీ తిరిగి వస్తే, టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి ఎవరో ఒకరు లేదా మరొకరు బయటకు వెళ్లాల్సిందే.నాగ్‌పూర్‌లో ఇంగ్లాండ్‌తో జరగనున్న తొలి వన్డే మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమయ్యాడు . అతని గురించి సమాచారం ఇస్తూ రోహిత్ శర్మ మాట్లాడుతూ, కోహ్లీ మోకాలి గాయంతో బాధపడ్డాడని చెప్పాడు. దీని కారణంగా అతను నాగ్‌పూర్ మ్యాచ్ ఆడలేదు. యశస్వి జైస్వాల్ అరంగేట్రం చేశాడు.నాగ్‌పూర్‌లో 59 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన తర్వాత, శ్రేయాస్ అయ్యర్ తాను టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి అకస్మాత్తుగా వచ్చానని చెప్పుకొచ్చాడు. కానీ, కోహ్లీ గాయపడినప్పుడు, రోహిత్ శర్మ రాత్రి అతనికి ఫోన్ చేసి ఆహ్వానించాడు. ఈ కారణంగా అయ్యర్ రాత్రి సినిమా చూడడం, ఆపేసి, మరుసటి రోజు మ్యాచ్ ఆడేందుకు త్వరగా నిద్రపోయాడంట.ఇప్పుడు రెండో వన్డేలో విరాట్ కోహ్లీ పునరాగమనం దాదాపు ఖాయం. కాబట్టి, అరంగేట్ర ఆటగాడు యశస్వి జైస్వాల్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు. ఎందుకంటే, అయ్యర్ తుఫాన్ హాఫ్ సెంచరీతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. తన తొలి మ్యాచ్‌లో కేవలం 15 పరుగులు మాత్రమే చేసిన జైస్వాల్ బెంచ్‌పై కనిపిస్తాడు. వారి స్థానంలో శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేస్తారు. విరాట్ కోహ్లీ తనకు ఇష్టమైన మూడో నంబర్‌లో ఆడటం కనిపిస్తుంది.ఇంగ్లాండ్‌తో జరిగే రెండో వన్డేకు భారత జట్టు ప్రాబబుల్ ప్లేయింగ్ 11: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, హర్షిత్ రాణా.

## కటక్‌లో కోహ్లీకి 'కటకట'.. రీఎంట్రీకి ముందే మొదలైన భయం.. ఎందుకో తెలుసా?

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య సిరీస్‌లో భాగంగా రెండో వన్డే మ్యాచ్ కటక్‌లోని బారాబాటి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ కు టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ పునరాగమనం దాదాపు ఖాయం. కానీ, ఇప్పుడు విరాట్ కోహ్లీ పునరాగమనంపై పెద్ద సంక్షోభం నెలకొంది. దీనివల్ల అతను ఈ మైదానంలో బ్యాట్‌తో విఫలం కావొచ్చు. ఎందుకంటే, కటక్ మైదానంలో విరాట్ కోహ్లీ బ్యాట్ బాగా రాణించలేదు. గణాంకాలు చూస్తే కోహ్లీ కాసింత ఆలోచించాల్సిందే.టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ గురించి చెప్పాలంటే , 2008లో వన్డేల్లో అరంగేట్రం చేసినప్పటి నుంచి, ఇప్పటివరకు అతను ఈ మైదానంలో నాలుగు వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో మొత్తం 118 పరుగులు విరాట్ కోహ్లీ పేరిట నమోదయ్యాయి. అయితే, అత్యధిక ఇన్నింగ్స్ 85 పరుగులు మాత్రమే. అంటే, కోహ్లీ ఇంకా ఈ మైదానంలో





సెంచరీ చేయలేకపోయాడు. ఇది కాకుండా, ఈ మైదానంలో కోహ్లీ వన్డే సగటు 29.50. కోహ్లీ తన చివరి వన్డే మ్యాచ్‌ను 2019లో కటక్ మైదానంలో వెస్టిండీస్‌తో ఆడాడు. అందులో అతను 85 పరుగులు చేశాడు. ఇప్పుడు కోహ్లీ తిరిగి వస్తే, కటక్‌లో తన ప్రదర్శనను మరింత మెరుగుపరుచుకోవాలనుకుంటాడు.విరాట్ కోహ్లీ టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ లోకి వస్తే , చివరి నాగ్‌పూర్ వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ జట్టుకు దూరంగా ఉండవచ్చు. తన వన్డే అరంగేట్రంలో జైస్వాల్ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. కేవలం 15 పరుగులు మాత్రమే చేయగలిగాడు. శ్రేయాస్ అయ్యర్ 59 పరుగులు చేసి తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఫిబ్రవరి 9న భారత్, ఇంగ్లాండ్ మధ్య జరగనున్న వన్డే మ్యాచ్‌లో ఇప్పుడు అభిమానులందరి దృష్టి విరాట్ కోహ్లీపైనే ఉంటుంది.


## చరిత్ర సృష్టించిన అలెక్స్ క్యారీ.. 11 ఏళ్ల రికార్డ్ బద్దలు!

ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆసియా గడ్డపై ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి ఆసీస్ వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ ఆడమ్ గిల్ క్రిస్ట్ రికార్డ్‌ను అధిగమించాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ 156 పరుగులు చేశాడు.ఈ భారీ శతకంతో 2004లో శ్రీలంక గడ్డపై ఆడమ్ గిల్ క్రిస్ట్ నమోదు 144 పరుగుల రికార్డ్‌ను అలెక్స్ క్యారీ అధిగమించాడు. అంతేకాకుండా ఆసియా గడ్డపై 150 ప్లస్ పరుగులు చేసిన నాన్ ఆసియా బ్యాటర్ల జాబితాలో చేరాడు. ఈ జాబితాలో జింబాబ్వే ప్లేయర్ ఆండీ ఫ్లవర్(232 నాటౌట్, 183 నాటౌట్), ఏబీ డివిలియర్స్ (164)లు అలెక్స్ క్యారీ(156) కంటే ముందుండగా.. టాటెండా టైబు(153), క్లైడ్ వాల్‌కట్(152), వారెన్ లీస్(152) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.ఈ మ్యాచ్‌లో అలెక్స్ క్యారీతో పాటు కెప్టెన్ స్టీవ్ స్మిత్(254 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 131) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగుల భారీ స్కోర్ చేసింది. దాంతో ఆ జట్టుకు 157 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూరియా(5/151) ఐదు వికెట్లు తీయగా.. నిషన్ పీరిస్ మూడు, రమేశ్ మెండీస్ రెండు వికెట్లు తీసారు.అనంతరం శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 128 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. మాథ్యూ కుహ్నేమన్ మూడు వికెట్లు తీయగా.. నాథన్ లయన్ రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 257 పరుగులకు కుప్పకూలిన విషయం తెలిసిందే. కుశాల్ మెండీస్(85 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, మాథ్యూ కుహ్నేమన్, నాథన్ లయన్ మూడేసి వికెట్లు తీయగా.. ట్రావిస్ హెడ్ ఓ వికెట్ పడగొట్టాడు.






# 'అమరన్' మళ్లీ హిట్... సలార్, కల్కిని మించి!





శివ కార్తికేయన్ హీరోగా రూపొందిన అమరన్ సినిమా గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. రికార్డ్ బ్రేకింగ్ వసూళ్లు సొంతం చేసుకున్న అమరన్ సినిమా తాజాగా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అయ్యింది. బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.330 కోట్ల వసూళ్లు సొంతం చేసుకున్న అమరన్ సినిమాకి తమిళ్‌తో పాటు తెలుగులోనూ మంచి స్పందన దక్కింది. శివ కార్తికేయన్ ఈ సినిమాతో తమిళనాట స్టార్ హీరోల జాబితాలో చేరి పోయారు. సాయి పల్లవి నటించిన ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆర్సీ16 కోసం బుచ్చిబాబు అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి థియేట్రికల్ రిలీజ్‌తో భారీ వసూళ్లు సాధించిన అమరన్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ లోనూ మంచి స్పందన దక్కించుకుంది. ఓటీటీ లో వరుసగా మూడు నాలుగు వారాల పాటు టాప్‌లో ట్రెండ్ అయ్యింది. సాయి పల్లవి నటన గురించి, శివ కార్తికేయన్ పాత్ర గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. సినిమాకి వచ్చిన స్పందన అద్భుతం అని చెప్పాలి. థియేట్రికల్ రిలీజ్, ఓటీటీలో సూపర్ హిట్ దక్కించుకుని, అత్యధికులు చూసిన నేపథ్యంలో టీవీల్లో ఎక్కువ శాతం మంది చూడక పోవచ్చు అని అంతా భావించారు. కానీ అమరన్ టీవీ స్క్రీన్‌పైనా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా అమరన్ తెలుగు వర్షన్ బుల్లి తెరపై ప్రసారం అయ్యింది. మొదటి టెలికాస్ట్ లో ఏకంగా 9.10 రేటింగ్ నమోదు చేసింది. ఈమధ్య కాలంలో వచ్చిన పెద్ద సినిమాలు సైతం ఈ రేంజ్‌లో రేటింగ్ సొంతం చేసుకోలేక పోతున్నాయి.

అలాంటిది అమరన్ సినిమా బుల్లి తెర ద్వారా దుమ్ము రేపింది. ఒక తమిళ్ సినిమా డబ్బింగ్ వర్షన్ తెలుగు లో ఈ స్థాయిలో రేటింగ్ దక్కించుకోవడం ఈమధ్య కాలంలో జరగడం లేదు. పైగా సలార్, కల్కి వంటి పెద్ద సినిమాల రేటింగ్‌లను మించి అమరన్‌కి తెలుగు బుల్లి తెరపై వ్యూవర్‌షిప్ దక్కింది. మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన సినిమా కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు ఆసక్తి చూపించారు. దేశ భక్తితో పాటు శివ కార్తికేయన్, సాయి పల్లవి మధ్య మంచి బాండింగ్‌ను చూపించడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ఫిదా అయ్యారు. అందుకే సినిమాకు మంచి స్పందన వచ్చింది. బుల్లి తెరపై టెలికాస్ట్ అయిన సమయంలోనూ ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో ఈ స్థాయిలో రేటింగ్ దక్కింది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు కమల్ హాసన్ ఒక నిర్మాతగా వ్యవహరించారు. జీవి ప్రకాష్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది.



# శుభాకాంక్షలు చెప్పి ట్విస్ట్ ఇచ్చిన పాయల్..!

పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మిస్టరీ థ్రిల్లర్ మంగళవారం ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక అమ్మాయి వింత సమస్యతో బాధపడుతూ ఉంటే, సమాజంలో ఆమె ఎదుర్కొనే ఇబ్బందులను గురించి దర్శకుడు ఒక మంచి స్క్రీన్‌ప్లేతో దానికి థ్రిల్లర్ ఎలిమెంట్స్, హర్రర్ ఎలిమెంట్స్ జోడించి చూపించాడు. ఆకట్టుకునే కథ, స్క్రీన్ ప్లేతో మంగళవారం రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే మంగళవారం సీక్వెల్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. మరి దర్శకుడు అజయ్ భూపతి చాలా రోజుల క్రితమే మంగళవారం కి సీక్వెల్ ఉంటుంది అంటూ అధికారికంగా ప్రకటించారు. సీక్వెల్‌కి సంబంధించిన కథ, స్క్రిప్ట్ వర్క్‌కి చాలా సమయం పట్టింది. ఎట్టకేలకు ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభం అయ్యింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఈ సమయంలో పాయల్ రాజ్ పూత్ నుంచి వచ్చిన ట్వీట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె ట్వీట్ చాలా పెద్ద ట్విస్ట్‌ను సైతం ఇచ్చినట్లు అయ్యింది. చిత్ర యూనిట్ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు చెప్పడం ద్వారా మంగళవారం సీక్వెల్‌లో తాను నటించడం లేదని ట్విస్ట్ ఇచ్చింది. మంగళవారం సినిమా అనగానే పాయల్ రాజ్‌పుత్ గుర్తుకు వస్తుంది. సినిమాలోని ఆమె నటన గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నట్లు ఉంటుంది. ఆమె బోల్డ్‌గా నటించడం వల్లే మంగళవారం అంతటి విజయాన్ని సొంతం చేసుకుంది. అలాంటి విజయాన్ని సొంతం చేసుకున్న పాయల్ కచ్చితంగా సీక్వెల్‌లో ఉంటుందని అంతా భావించారు. కానీ



అనూహ్యంగా పాయల్ రాజ్‌పుత్ సీక్వెల్‌లో ఉండటం లేదని తెలుస్తోంది. దర్శకుడు అజయ్ భూపతి మరో ముద్దుగుమ్మతో సినిమాను చేసేందుకు ప్లాన్ చేస్తున్నారా అనే చర్చ మొదలు అయ్యింది పాయల్ చేసిన ట్వీట్ తో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు అజయ్ భూతికి శుభాకాంక్షలు. ఆయన దర్శకత్వంలో నటించడంను ఎప్పటికీ మరచిపోలేను. కచ్చితంగా మరో మంచి మాస్టర్ పీస్ సినిమా రానుంది. ఆ సినిమా కోసం నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అంటూ మంగళవారం సినిమాకు సంబంధించిన హింట్ ఇచ్చింది. సక్సెస్ లెగసీ కంటిన్యూ కావాలంటూ శుభాకాంక్షలు చెప్పింది. అతి త్వరలోనే మంగళవారం సీక్వెల్ హీరోయిన్ ఎవరు, ఇతర నటీనటులు ఎవరు అనే విషయమై క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# చైతూ నీకో దండం సామీ: శోభిత

టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య.. తండేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. నేచరుల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన ఆ సినిమాను శ్రీకాకుళం జిల్లాలోని కొందరు మత్స్యకారుల జీవితంలో జరిగిన నిజ జీవిత ఘటన ఆధారంగా చందూ మొండేటి గ్రాండ్ గా తెరకెక్కించారు. ప్రముఖ గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పించగా బన్నీ వాసు నిర్మించారు. రిలీజ్ కు ముందే భారీ అంచనాలు నెలకొల్పిన మూవీ.. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వరల్డ్ వైడ్ గా విడుదలైంది. అయితే తండేల్ రిలీజ్ నేపథ్యంలో.. భర్తకు బెస్ట్ విషెస్ చెబుతూ ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో క్యూట్ పోస్ట్ పెట్టారు శోభితా అక్కినేని ఆర్సీ16 కోసం బుచ్చిబాబు అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి "తండేల్ మూవీ షూటింగ్ జరుగుతున్నప్పుడు ఎంత ఫోకస్డ్ గా.. పాజిటివ్ గా ఉన్నారో చైతూను చూశా. అందుకే ఎక్స్ట్రా ఆర్డినరీ లవ్ స్టోరీ థియేటర్లలో ఎక్స్పీరియన్స్ చేయడానికి ప్రేక్షకులు అందరితో పాటు నేనూ ఎగ్జైటెడ్ గా ఉన్నాను" అని శోభిత రాసుకొచ్చారు. ఆ తర్వాత ఆమె రాసుకొచ్చిన క్రేజీ లైన్.. ఇప్పుడు వైరల్ గా మారింది. "ఫైనల్లీ గడ్డం షేవ్ చేస్తావు. మొదటిసారి నీ ముఖం దర్శనం అవుతుంది సామీ" అని చైతూ ట్యాగ్ చేశారు శోభిత. నిజానికి సినిమాలో రాజు క్యారెక్టర్ కోసం నాగ చైతన్య గడ్డం పెంచిన విషయం తెలిసిందే. ఏడాదిగా గడ్డంతో కనిపిస్తున్నారు. తన వివాహ వేడుకలో కూడా గడ్డంతో కనిపించి సందడి చేశారు చైతూ. ప్పుడు పెళ్లి తర్వాత తొలిసారి గడ్డం లేకుండా కనిపించనున్నారన్నమాట. అందుకు శోభిత కూడా ఈగర్ గా వెయిట్ చేస్తున్నట్టు క్లియర్ గా తెలుస్తుంది. అయితే శోభిత పోస్ట్ ను రీ పోస్ట్ చేశారు చైతూ. థాంక్యూ మై బుజ్జి తల్లి అంటూ రిప్లై ఇచ్చారు. వీళ్లిద్దరి ఇన్ స్టా కన్వర్జేషన్ ఎంతో ముద్దు ముద్దుగా ఉందని అభిమానులు చెబుతున్నారు. అయితే కొంతకాలం పాటు ప్రేమించుకున్న నాగచైతన్య, శోభిత గత ఏడాది.. వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆగస్టు 8న కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంగేజ్మెంట్ చేసుకుని అందరికీ సర్ప్రైజ్ ఇచ్చారు. పెళ్లి మాత్రం డిసెంబర్ 4వ తేదీన అన్నపూర్ణ స్టూడియోలో అంగరంగ వైభవంగా చేసుకున్నారు. దివంగత ఏఎన్నార్ విగ్రహం ఎదురుగా మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. ఇప్పుడు పెళ్లి తర్వాత తండేల్ తో వచ్చారు నాగ చైతన్య.




# మొదటి సీజన్‌కి రూ.40 లక్షలు రెండో సీజన్‌కి రూ.20 కోట్లు

సినిమా ఇండస్ట్రీలో ఒక్క హిట్ పడితే పారితోషికం ఏ స్థాయిలో పెరుగుతుందో మనం చూస్తూనే ఉంటాం. హీరో లేదా హీరోయిన్ బ్యాక్ టుబ్యాక్ విజయాలను అందుకుంటే కోట్ల పారితోషికాలు అందుకోవడం మనం చూస్తూ ఉంటాం. ఒక హీరోయిన్‌కి మొదటి సినిమాకు గాను పాతిక లక్షల లోపు పారితోషికం అందుకుంటే... ఆ సినిమా హిట్ అయ్యి పేరు దక్కితే రెండో సినిమాకు రెండు కోట్లు, ఆ సినిమా కూడా సక్సెస్ అయితే మూడో సినిమాకు అంతకు మించి పారితోషికంగా అందుకునే అవకాశాలు ఉంటాయి. అందుకే సినిమా ఇండస్ట్రీలో పారితోషికం అనేది ఎప్పుడూ ఒకేలా ఉండదు. వారి క్రేజ్‌ను బట్టి ఉంటుంది. ఆర్సీ16 కోసం బుచ్చిబాబు అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి 2020లో పాతాళ లోక్ అనే వెబ్ సిరీస్ వచ్చింది. అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అయిన ఆ వెబ్ సిరీస్‌కి మంచి స్పందన దక్కింది. ఆ వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలో నటించిన జైదీప్ అహలావత్ కి మంచి గుర్తింపు దక్కింది. హతీరాం చౌదరి పాత్రలో కనిపించిన జైదీప్ అహలావత్‌ని ప్రేక్షకులు మెచ్చుకున్నారు. అందుకే ఆ వెబ్ సిరీస్ తర్వాత ఆయనకు మంచి స్టార్‌డం దక్కింది. ఆ వెబ్ సిరీస్‌తో సినిమాల్లోనూ ఆఫర్లు వచ్చాయి. దాంతో పాతాళ లోక్ వెబ్ సిరీస్ సీజన్ 2ను రూపొందించడం జరిగింది. త్వరలో స్ట్రీమింగ్ కాబోతున్న సీజన్ 2 పైనా అంచనాలు అందరిలోనూ భారీగా ఉన్నాయి. అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతున్న పాతాళ లోక్ వెబ్ సిరీస్ సీజన్ 2 ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలను మేకర్స్ వెల్లడించారు. ఆ సమయంలోనే సిరీస్‌లో కీలక పాత్రలో కనిపించబోతున్న జైదీప్ అహలావత్ పారితోషికం గురించి ఆసక్తికర విషయం వెల్లడి అయ్యింది. ఆయన పారితోషికం బాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలను మించి ఉండటం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. బాబోయ్ అంత పారితోషికం ఏంటి అంటూ అంతా షాక్ అవుతున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం జైదీప్ పారితోషికం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతుంది అంటే ఆయన ఏ స్థాయిలో పారితోషికం అందుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.పాతాళ లోక్ వెబ్ సిరీస్ మొదటి సీజన్ కి గాను జైదీప్ అహలావత్ కేవలం రూ.40 లక్షల పారితోషికం అందుకున్నారు. సీజన్ 2 లో నటించడం కోసం ఆయన ఏకంగా రూ.20 కోట్లను పారితోషికంగా అందుకున్నాడు అంటూ బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. వెబ్ సిరీస్ బడ్జెట్‌లో మెజార్టీ భాగంగా ఆయన పారితోషికం నిలిచింది అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో ఒక వెబ్ సిరీస్‌కి ఈ స్థాయిలో పారితోషికం అందుకున్న నటుడు ఈయనే అంటూ ప్రచారం జరుగుతోంది. ముందు ముందు జైదీప్ సినిమాల్లోనూ నటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ సీజన్ 2 హిట్ అయితే జైదీప్ స్టార్‌డం, పారితోషికం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**